క్లుప్తంగా

అయ్యప్పస్వామికి పుష్పాభిషేకం

కాజులూరు: సంక్రాంతి పండగను పురస్కరించుకుని గొల్లపాలెం అయ్యప్పస్వామి ఆలయంలో నాలుగు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకుడు పూజ్యం మణికంఠస్వామి ఆధ్వర్యంలో పలువురు వేద పండితులు పాల్గొని స్వామివారికి పంచామృతాభిషేకాలు, పుష్పాభిషేకం, లక్షపత్రి పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శబరిమలలో జ్యోతి దర్శనం పురస్కరించుకుని సంక్రాంతి మూడు రోజులూ ఇక్కడ ఆలయంలో ఏటా ఇలా ప్రత్యేక పుజలు నిర్వహిస్తున్నామని స్థానిక భక్త కమిటీ సభ్యుడు పబ్బినీడి శ్రీనివాసు తెలిపారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

రామచంద్రపురం రూరల్: వెల్ల గ్రామానికి చెందిన కూనపురెడ్డి వరలక్ష్మి (58) కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్ గురువారం విలేకరులకు తెలిపారు. గడచిన 14 ఏళ్లుగా ఆమె క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోందని, గత నెల 27న ఆమె ఉపయోగించే మందులు అధిక మోతాదులో వేసుకోవడంతో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరిందన్నారు. ఆసుపత్రి సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

దాడి ఘటనపై కేసు

రామచంద్రపురం రూరల్: వెలంపాలెంలో ఒక మహిళ, ఆమె తండ్రిపై దాడి చేసిన సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్ గురువారం తెలిపారు. ఆ వివరాలిలా ఉన్నాయి. వెలంపాలేనికి చెందిన గెద్దం హేమ వీరలక్ష్మి ఇంటి పక్కన ఉండే ఆదిమూలం సాయి ఇంటికి పది మంది యువకులు వచ్చారు. వారు తన తండ్రితో వాగ్వాదానికి దిగారని.. ఆ సమయంలో తమ ఇంటి గోడ దూకి వచ్చి సాయి తనను ఇటుకతో గాయపరిచాడని, మిగిలిన వారు కూడా తనపై, తన తండ్రిపైన దాడి చేసి గాయపరిచారని ఆమె ఫిర్యాదు ఇచ్చింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అదో గౌరవం కోసమే..



పందెంలో తలపడుతున్న కోళ్లు

కొత్తపేట: సంక్రాంతి కోడి పందేల్లో 'కోస'కు యమ డిమాండ్ ఉంటోంది. పండగ సందర్భంగా మూడు, నాలుగు రోజులు కోడి పందేలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. పందేల్లో ఓడిపోయిన కోడిని 'కోస' అంటారు. సంక్రాంతి సీజన్‌కు ముందు పందెం కోడి పుంజులకు సుమారు 4, 5 నెలల పాటు ఎన్నో పోషక విలువలున్న ఆహారం పెట్టి దట్టంగా మేపుతారు. ఒక్కో పుంజు 3 కిలోల నుంచి 8 కిలోల వరకూ బరువుతో తయారయ్యాక వాటిని పందెం రాయుళ్లు బరుల్లో దింపుతారు. పందేల్లో ప్రధానంగా కాకి, డేగ, నెమలి, పరదా, పచ్చ కాకి, పిట్టమారు, రసంగి, తీతువా మైయిలా, సింగాలి వంటి రకాల పుంజులను బరిలో దింపుతుంటారు. రంగు రకాన్ని బట్టి ఒక్కో పుంజును రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకూ కొంటారు. ఎక్కువగా పచ్చకాకి, డేగ వంటి రకం పుంజుల కాళ్లకు కత్తులు కట్టి పందేలకు పెడతారు. వీటిల్లో ఓడిన కోడిని గెలిచిన కోడికి సంబంధించిన పందెం రాయుడు తీసుకుపోతాడు. ఇవి బలవర్ధకమైనవనే ఉద్దేశంతో పలువురు ఈ కోస మాంసం కోసం ఎగబడుతుంటారు. ఇదే అదనుగా 5 కిలోల కోసను రూ.6 వేల నుంచి రూ.10 వేల వరకూ విక్రయిస్తుంటారు. కొనుగోలుదార్లు కూడా తగ్గేదేలే.. అన్నట్టుగా ఎంత రేటయినా కోసను కొనేందుకు ఎగబడ్డారు. ఈ కోడి (కోస)ని కొనుగోలు చేయడం కొందరు గొప్పదనంగా భావిస్తారు. సంక్రాంతికి కోస తినకపోతే అవమానంగా భావించే వారు కూడా ఉన్నారు. అలా పండగకు తమ ఇంటికి వచ్చిన బంధుమిత్రులకు కోస మాంసంతో పసందైన విందు ఇచ్చారు. పందెం బరులు ఏర్పాటు చేసిన నిర్వాహకులు మాత్రం రాజకీయ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ఉన్నతాధికారులకు 5 నుంచి 7 కిలోల బరువున్న కోసలను పంపించి వారిని ప్రసన్నం చేసుకున్నారు. కొందరు తమకు ఎంతో ఇష్టమైన స్నేహితుల కోసం ఖరీదైన కోసలను కొని ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

మండపేట మున్సిపల్ అధికారులు

కమిషనర్	9849905809
మేనేజర్	9849908186
డీఈ	9849769340
ఏఈ	9849906527
ఆర్వో	9849743832
ఆర్ఐ	7702155588
టీపీవో	9849986208
ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్	9849986209
ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్	9849639629
జేడీ పశు సంవర్ధక శాఖ	8985488562
హౌసింగ్ డీఈ	7093930423
హౌసింగ్ ఏఈ టౌన్	7093930491
రూరల్ సీఐ, టౌన్ ఇన్‌చార్జ్	9440796537
టౌన్ ఎస్సై	8332957926
లేబర్ ఆఫీసర్	9492555059
ఫైర్ ఆఫీసర్	9963727741
ఇన్‌చార్జ్ ఆర్టీవో	9154294653
పోస్టుమాస్టర్	08855231890
ఎక్సైజ్ సీఐ	9440902412
సబ్ రిజిస్ట్రార్	7093921407

మోతాదు మించితే అనర్థమే..

- రసాయన ఎరువుల వాడకంలో జాగ్రత్తలు అవసరం
- సారం కోల్పోతున్న భూములు



పొలంలో ఎరువులు వెదజల్లుతున్న రైతు



ఎస్. సత్యప్రసాద్, రామచంద్రపురం మండల వ్యవసాయ అధికారి

రామచంద్రపురం రూరల్: అతి అన్నింటా అనర్థమే.. సాగులో రసాయన ఎరువులు అధికంగా వినియోగిస్తే మొదటికే మోసమే.. అధిక దిగుబడి వస్తుందనే అభిప్రాయంతో చాలా మంది రైతులు ఎరువులను అధిక మొత్తంలో వాడడంతో భూములు సారం కోల్పోవడంతో పాటు మనుషుల ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయి. మార్కెట్‌లో లభిస్తున్న కాంప్లెక్స్ ఎరువులు ఏ పంటకు, ఏ సమయంలో ఎలా వేయాలో అర్థంకాక రైతులు ఇష్టానురీతిగా వాడుతుంటారు. ఇలా ఇబ్బంది ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో రసాయన ఎరువుల వినియోగంపై రామచంద్రపురం మండల వ్యవసాయ అధికారి ఎస్.సత్యప్రసాద్ పలు విషయాలు వెల్లడించారు.

పోషక లోపాన్ని బట్టి..

కాంప్లెక్స్ ఎరువులన్నీ ఒకటి కాదని రైతులు గుర్తించాలి. నత్రజని, భాస్వరం, పొటాషియం మిశ్రమంతో కాంప్లెక్స్ ఎరువుల తయారవుతాయి. పొటాష్ పరిమాణంతో కాంప్లెక్స్ ఎరువుల ధరలు నిర్ణయిస్తారు. ఏ ఎరువు బస్తా మీదనైనా దాని మిశ్రమాల విలువ శాతం రూపంలో ముద్రిస్తారు. పంటలోని పోషక లోపం బట్టి కాంప్లెక్స్ ఎరువులు వాడాలి. నాటడానికి ముందుగానీ, నాటే సమయంలో ఎరువును పొలంలో పడేలా చల్లడాన్ని వెదజల్లే పద్ధతి అంటారు. మొక్కలు పొలం నిండా దగ్గర దగ్గరగా ఉండి, వరుసలో లేని పైర్లకు, మొక్క వేర్లు భూమిలో అల్లుకుని ఉండే పైర్లకు ఈ పద్ధతి బాగా పనిచేస్తుంది. ఇది వరికి అనువైన పద్ధతి. నీరు ఎక్కువగా నిలిచి ఉన్న పొలంలోగానీ, పొడినేల మీదగానీ ఎరువులు చల్లితే వృథా అయ్యే అవకాశం ఎక్కువ ఉంటోంది.

ఇది లాభదాయకం

ఎరువులు వెదజల్లడం కన్నా మొక్క వేర్ల వద్ద వేయడం ఉత్తమం. తక్కువ ఎరువులతో అధిక పోషకాలు మొక్కకు అందేలా చేయవచ్చు. దూర దూరంగా మొక్కలు ఉన్నప్పుడు, వేర్లు తక్కువ విస్తీర్ణంలో వ్యాపించినప్పుడు, భూసారం తక్కువ ఉన్న నేలలకు ఈ పద్ధతి అనుకూలం. మొక్కజొన్న, మిర్చి, పత్తి ఆరుతడి పంటలకు ఇది లాభదాయకం

కల్తీలకు అవకాశం

నత్రజని, భాస్వరం, పొటాషియం పోషకాలను ఆహార పంటలకు 4:2:1 నిష్పత్తిలో వాడాలని శాస్త్రవేత్తలు సిఫారసు చేస్తున్నారు. రైతులు మాత్రం భాస్వరం, పొటాషియంలు తక్కువగా, నత్రజని సిఫారసు చేసిన దానికంటే రెండున్నర రెట్లు అధికంగా వాడుతున్నారని అంచనా. ఎరువులు అమ్మకాల్లో మార్జిన్ తక్కువగా ఉండటంతో కల్తీ, నకిలీ ఎరువులు అమ్మే అవకాశం ఉంది. రైతులు తమ సంఘాల నుంచి కంపెనీ డీలర్ల ద్వారా వీటిని కొనుగోలు చేయాలి.

రథం ముగ్గుతో రంగవల్లులకు వీడ్కోలు

రాయవరం: నెలగంట ప్రారంభం నుంచి ఇంటి ముందు రంగవల్లులతో ప్రతి వీధి హరివిల్లులుగా మారిపోయింది. నింగిలోని నక్షత్రాలను ఒక చోట చేర్చి వాటికి గీతలు గీసినట్లుగా అతివలు తమ వేళ్లనే పెయింటింగ్ బ్రష్‌లుగా మార్చి రంగవల్లులను తీర్చిదిద్దారు. ఏటా ధనుర్మాసం ప్రారంభం కాగానే ఇంటి ముంగిట రంగవల్లులను తీర్చిదిద్దడం అనాదిగా వస్తున్న ఆచారం. ఈ నెల 13 నుంచి ప్రారంభమైన సంక్రాంతి వేడుకలు ముక్కనుమతో ముగిశాయి. భోగిరోజున గొబ్బెమ్మ ముగ్గు, సంక్రాంతి రోజున పూర్ణకుంభం ముగ్గును వేసిన మహిళలు కనుమ రోజున రథం ముగ్గు వేశారు. ముక్కనుమ రోజైన గురువారం రథం ముగ్గును దారగా భోగిమంటల వరకు తీసుకుని వెళ్లడం ద్వారా నెల రోజులుగా ప్రతి రోజూ వేసే రంగవల్లులకు స్వస్తి పలికారు

కక్క, ముక్కతో ముక్కనుమ

ముక్కనుమ పండగ అంటేనే మాంసాహార ప్రియులకు నిజమైన పండుగ. సంక్రాంతి పర్వదినంలో భాగంగా భోగిరోజు, పెద్ద పండుగ రోజు చాలా వరకు శాకాహార భోజనం చేస్తారు. కనుమ, ముక్కనుమ రోజుల్లో మాంసాహార ప్రియులు మాంసాహార వంటకాలు చేసుకుంటారు. ఇంటికి వచ్చిన కొత్త అల్లుళ్లు, బంధువులకు మాంసాహార భోజనం వడ్డిస్తారు. కాగా బుధ, గురువారాలు మాంసాహార దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడాయి.

పల్లెవించిన ఆత్మీయ అనుబంధాలు



అచ్యుతాపురంలో దేశ, విదేశాల్లోని పలు ప్రాంతాల్లో స్థిరపడిన బంధు మిత్రులతో సందడి

కపిలేశ్వరపురం: సంక్రాంతి పండగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. గత మూడు రోజులుగా జరుపుకున్న పెద్ద పండుగ తీరు ఆ విషయాన్ని నూటికి నూరు శాతం నిరూపించింది. నియోజకవర్గంలోని కపిలేశ్వరపురం, రాయవరం, మండపేట పట్టణం, రూరల్ పరిధిలోని గ్రామాలకు సుదూర ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులు వచ్చారు. పచ్చటి పొలాల్లో సంచరిస్తూ పల్లె మట్టి వాసనను పీల్చారు. చేల గట్లపై నడుస్తూ పచ్చదనాన్ని తమ సెల్‌ఫోన్లలో బంధించారు. అచ్యుతాపురం, వడ్లమూరు తదితర గ్రామాల్లో పాడి పశువుల పెంపకం తీరును తెలుసుకుని ఆశ్చర్యపోయారు. తాపేశ్వరంలోని కాజా విక్రయ దుకాణాలను సందర్శించి అసలు సిసలు కమ్మదనాన్ని ఆస్వాదించారు. గోదావరి తీరాన నడియాడుతూ ప్రకృతి అందాలకు మురిసిపోయారు. అలా తీసుకున్న ఫొటోలు, వీడియోలను యాప్‌లలో మరింత మెరుగ్గా తీర్చిదిద్దుకుని సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసుకున్నారు. తమకు వచ్చిన లైక్‌లను చూసుకుంటూ మురిసిపోయారు. ఎన్నో ఏళ్ల తర్వాత బంధు మిత్రలంతా ఒకే చోటకు వచ్చిన తీరును గ్రూపు ఫొటోగా తీసుకుని పదిలపర్చుకున్నారు. విదేశాలు, నగరాల నుంచి తమ పల్లెకు వచ్చిన వారికి గ్రామాల నివాసితులు ఆత్మీయ విందును ఏర్పాటు చేసి తమ అభిమానాలను చాటుకున్నారు. అచ్యుతాపురంలోని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్ ఇంట మూడు రోజులుగా సందడి నెలకొంది. చుట్టు పక్కల వ్యవసాయ క్షేత్రాలు, పవిత్ర ఆలయాల సందర్శనతో సంతోషంగా గడిపారు. విదేశీ, స్వదేశాల్లో స్థిరపడిన తన కుటుంబ సభ్యులు, బంధు మిత్రులను ఆహ్వానించడంతో ఇంటిల్లిపాది సరదాగా గడిపారు. ఆట పాటలతో ప్రేమానుబంధాలను పంచుకున్నారు.

కన్నుల పండువగా ప్రభల తీర్థం



కోరుమిల్లి ప్రభను దర్శించుకుంటున్న భక్తులు



వెదురుపాకలో గౌరీదేవిని దర్శించుకుంటున్న భక్తులు

కపిలేశ్వరపురం: మండలంలోని మాచర గ్రామ శివారు శ్రీరామపురంలో ప్రభల తీర్థం కన్నులపండువగా జరిగింది. పడమర ఖండ్రిక, కపిలేశ్వరపురం, మాచర, తదితర గ్రామాల దేవతామూర్తుల ఆలయాల నుంచి ఊరేగింపుగా బయలు దేరిన ప్రభలు శ్రీరాంపురానికి చేరుకున్నాయి. ఆయా గ్రామాల ప్రజలు తీర్థ మహోత్సవంలో సందడి చేశారు. కోరుమిల్లిలో నిర్వహించిన ప్రభల తీర్థంలో సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంగర పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గ్రామ దేవతల తీర్థాలు

రాయవరం: పల్లెల్లో అమ్మవార్ల జాతర, తీర్థాల సందడి నెలకొంది. ఏటా సంక్రాంతికి పల్లెల్లో గ్రామ దేవతలకు ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఏడాదిలో ఏదో ఒక రోజున గ్రామదేవతల ఉత్సవాలను నిర్వహించినా, ఎక్కువగా సంక్రాంతికి గ్రామదేవతలకు ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. దీనిలో భాగంగా వివిధ గ్రామాల్లో గ్రామదేవతల ఉత్సవాలను నిర్వహించారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామదేవతలను గరగల రూపంలో ప్రతిరోజూ ఊరేగించారు. పెద్ద పండుగ, కనుమ రోజులతో పాటు గురువారం ముక్కనుమ రోజున కూడా ఉత్సవం నిర్వహించి తీర్థం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో గ్రామదేవతల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమేశ్వరంలో చినతలుపులమ్మలోవ, సోమేశ్వరం దేవాంగులపేటలో పోతురాజు తీర్థం, లొల్లలో బులిబాపనమ్మ, గోగులమ్మలకు జాతరను నిర్వహించనున్నారు. కూర్మాపురంలో పోలేరమ్మ తీర్థం, చెల్లూరులో మద్దెమ్మతల్లి, సత్తెమ్మతల్లి తీర్థం నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అంగరలో 16 ఏళ్ల తరువాత కలసిన పూర్వ విద్యార్థులు



పామర్రు జెడ్పీ హైస్కూల్‌లో ఒకేచోట పూర్వ విద్యార్థులు

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2007–08 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాభ్యాసం అనంతరం వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారంతా సుమారు 16 ఏళ్ల తర్వాత తాము చదువుకొన్న పాఠశాలలోని కలిశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. కుటుంబ సమేతంగా హాజరై ఆట పాటలతో అలరించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించారు. గ్రామంలోనే స్థిరపడినవారి ఇళ్లకు వెళ్లి సరదాగా గడిపారు. చిన్నారులు ఆటపాటలను ప్రదర్శించారు.

అలనాటి జ్ఞాపకాలు పదిలం

కె.గంగవరం: అలనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ పదిలమే అంటూ ఆ స్నేహితులు తాము పదో తరగతి వరకూ చదువుకున్న రోజులను తలుచుకుని మురిసిపోయారు. పామర్రు జెడ్పీ హైస్కూల్‌లో 2003–04లో పదో తరగతి చదివిన విద్యార్థులు గురువారం పాఠశాల వేదికగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. స్నేహితుల పలకరింపులు, కుటుంబ సభ్యుల పరిచయాలు, ఆట పాటలతో సందడి చేశారు. దైనందిన జీవితాల్లో బిజీగా ఉన్నా సంక్రాంతి పండగ అందరినీ కలిపిందని మురిసిపోయారు. సహపంక్తి భోజనాలు చేశారు. తమకు విద్య నేర్పిన గురువులు అవసరాల రామకృష్ణ, సీవీవీ సత్యనారాయణ, రాజ్యలక్ష్మి, తెలగాని వెంకట్రావు, నందూరి భీమరాజు, వాకలపూడి శ్రీనివాసు, నున్న నరసింహమూర్తి, గుణ్ణం సత్తిబాబు, చామకూర గోపాలరావులను పూర్వ విద్యార్థులంతా దుశ్శాలువాలు, పూలదండలతో సత్కరించారు.

జ్ఞాపకం... శిథిలం



జగన్నాథగిరిలో శిథిలావస్థలో ఉన్న కాటన్ దొర బంగ్లా

కాజులూరు: అలనాటి జ్ఞాపకం శిథిలం అవుతోంది.. జగన్నాథగిరిలో కాటన్ బంగ్లా మరమ్మతులకు ఎదురుచూస్తోంది. బ్రిటీష్ పాలనలో 1850– 1870 మధ్య వారు విశ్రాంతి తీసుకోవడానికి ఈ బంగ్లాను నిర్మించారు. ఆపై ధవళేశ్వరం ఆనకట్ట, కాలువల నిర్మాణాల్లో భాగంగా తరచూ ఇటుగా ప్రయాణించే సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు ఈ బంగ్లాను విశ్రాంతి మందిరంగా వాడుకునేవారు. దీనికోసం బంగ్లా సమీపంలో వాచ్‌మెన్ గది, గుర్రపు శాలను ఏర్పాటు చేశాన్నారు. అప్పట్లో రవాణా సౌకర్యాలు లేక పంట కాలువల ద్వారా బోటులో బ్రిటీష్ అధికారులు కోరంగి కెనాల్ పక్కనే ఉన్న ఈ బంగ్లాకు వచ్చి విశ్రాంతి తీసుకునేవారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం ఈ బంగ్లాను ఇరిగేషన్ కార్యాలయంగా మార్చారు. అప్పటి నుంచి ఇది జగన్నాథగిరి సెక్షన్ ఇరిగేషన్ ఆఫీస్‌గా సేవలందిస్తుంది. గుర్రపు శాల, వ్యాచ్‌మెన్ గది పూర్తిగా శిథిలావస్థకు చేరింది. బంగ్లా గోడలు పటిష్టంగా కనిపిస్తున్నప్పటికి పైకప్పు శిథిలావస్థకు చేరింది. అలనాటి జ్ఞాపకాలను భవిష్యత్ తరాల వారు మరిచిపోకుండా ఉండాలంటే ఈ బంగ్లాకు అధికారులు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

సురక్షిత డ్రైవింగ్‌తో ప్రమాదాల నివారణ

రావులపాలెం: సురక్షితమైన డ్రైవింగ్‌తో ప్రమాదాలను నివారించవచ్చని ఎంవీఐ ఓలేటి శ్రీనివాస్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం స్థానిక బస్టాండ్‌లో డిపో మేనేజర్ జీజీవీ రమణ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ఎంవీఐ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 85 శాతం ప్రమాదాలు మానవ తప్పిదాల వల్ల జరుగుతాయని, 10 శాతం వాహనం ఫిటినెస్, 5 శాతం వాతావరణ పరిస్థితుల కారణంగా ఉంటాయన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మొదటి గంటలోనే (గోల్డెన్ అవర్) క్షతగాత్రులను దగ్గరలో ఉన్న హాస్పిటల్‌కు తీసుకువెళ్లాలని సూచించారు. దూరప్రాంత సర్వీసులకు వెళ్లే డ్రైవర్లు రాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజాము నాలుగు గంటల మధ్య సమయంలో ముఖం కడుక్కుని టీ తాగి బయలు దేరాలని సూచించారు.

కోడి పందేలపై కేసులు

రామచంద్రపురం రూరల్: కోడి పందేలపై కేసులు నమోదు చేసినట్లు ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్ తెలిపారు. వెంకటాయపాలెంలో కోడి పందేలు నిర్వహిస్తున్న మేడిశెట్టి శ్రీవెంకటేశ్, మేడపాటి మురళీకృష్ణలను అదుపులోకి తీసుకుని, కోడిపుంజు, రెండు కత్తులు, రూ. 600 స్వాధీనం చేసుకున్నామన్నారు. హసన్‌బాదలో గుండాట నిర్వహిస్తున్న దొండపాటి సుబ్రహ్మణ్యం, యాండ్ర రాంబాబులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 650 నగదు, గుండాటకు ఉపయోగించే డై, ఫ్లెక్సీ స్వాధీనం చేసుకున్నారు.

కోర్కెలు తీర్చే కల్పవల్లి.. పోలమ్మతల్లి

- 21న అమ్మవారి జాతర
- భారీగా తరలిరానున్న భక్తులు
- జోరుగా ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



రాయవరంలోని పోలమాంబ అమ్మవారు



పోలమ్మతల్లి మూల విగ్రహాలు

రాయవరం: కొత్తగా వివాహమైన వధూవరులు..ఎవరైనా నూతన వాహనం కొనుగోలు చేసినా..వ్యాపారాలు ప్రారంభించుకున్నా ముందుగా పోలమ్మ తల్లికి మొక్కుతారు. ఒక గ్రామానికే పరిమితం కాకుండా రెండు నియోజకవర్గాల పరిధిలోని వివిధ గ్రామాల భక్తుల పాలిట కల్పవల్లి అమ్మవారు. ఈ నెల 21న రాయవరంలో నిర్వహించే అమ్మవారి జాతరకు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

ఘన చరిత్ర

రాయవరంలోని తుల్యభాగ నదీ తీరాన పోలమ్మతల్లి (పోలమాంబ)ఆలయానికి ఘన చరిత్ర ఉన్నట్టు గ్రామస్తులు చెబుతారు. విజయనగరం జిల్లా వసంత గ్రామం నుంచి వందల సంవత్సరాల క్రితం కొప్పులవెలమ సామాజిక వర్గం గ్రామానికి వలస వచ్చారు. ఆ సమయంలోనే వసంత గ్రామం నుంచి అమ్మవారు ఇక్కడికి వచ్చినట్లు భక్తుల విశ్వాసం. ఊడిగ చెట్టు వద్ద అమ్మవారి విగ్రహాలు కన్పించడంతో అక్కడే ఆలయాన్ని నిర్మించారు. మొదట్లో కేవలం కొప్పుల వెలమ కులస్తులు మాత్రమే అమ్మవారిని కొలవగా ప్రస్తుతం కుల, మతాలతో సంబంధం లేకుండా అమ్మవారు గ్రామదేవతగా మారారు. రాయవరం, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు.

పుష్యమాసానికి మారిన ఉత్సవాలు

తొలి నాళ్లలో ఏటా శ్రావణమాసంలో వచ్చే మూడో మంగళవారం అమ్మవారి జాతర ఉత్సవాలు నిర్వహించేవారు. కాగా ఉత్సవాల సమయంలో భారీ వర్షాలు వచ్చి అడ్డంకిగా మారడంతో స్థానిక కొప్పులవెలమ సంక్షేమ సంఘం నేతలు ఉత్సవాలను సంక్రాంతి తర్వాత వచ్చే మంగళవారానికి మార్చారు.

ఇతర జిల్లాల నుంచి..

రాయవరంలో జరిగే పోలమాంబ ఉత్సవానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా పశ్చిమ, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి భక్తులు ఇక్కడకు వస్తారు. రాయవరం గ్రామానికి చెందిన ఆడపడుచులు కూడా ఉత్సవానికి తప్పనిసరిగా వస్తారు. సంక్రాంతికి వచ్చిన ఆడపడుచులు ఉత్సవం వెళ్లేవరకు అమ్మగారి ఇంటి వద్ద ఉండడం పరిపాటిగా వస్తుంది. కాగా ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాలకు జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

19న ముత్యాలమ్మ జాతర

గ్రామంలో వేంచేసిన ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఆదివారం ప్రారంభమవుతాయి. ఉత్సవాల సందర్భంగా గారడీలు, బ్యాండు మేళాలు, కోయ డ్యాన్సులు, గరగనత్యాలు, సంగీత విభావరులు, కోబ్రాడాన్సులు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కనులు మిరుమిట్లు గొలిపే భారీ విద్యుద్దీపాలంకరణ ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.

అధికారుల ఫోన్ నంబర్లు

1. తహసీల్దార్	పీ.తేజే శ్వరరావు	9849903903
2. ఎంపీడీవో	కే.సత్యనారాయణమూర్తి	9391973013
3. ఈవోఈఆర్డీ	డీ.శ్రీనివాస్	9951657999
4. మున్సిపల్ కమిషనర్	టీ.వీ.రంగారావు	9849905809
5. ఎంఈవో–1 నాయుడు	రామచంద్రరావు	9440511749
6. ఎంఈవో–2	సీహెచ్.వీ. సోమిరెడ్డి	9441145835
7. మండల ఇంజనీరింగ్ అధికారి	వీ.నాగేశ్వరరావు	8977115105
8. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ	డీ.చైతన్యకుమారి	9100121182
9. ఆర్అండ్‌బీ ఏఈ	టీ.వీ.ఎస్. సూర్యనారాయణ	9440818538
10. ఎలక్ట్రికల్ ఏఈ	బీ.రవికుమార్	9440812648
11. హౌసింగ్ ఏఈ	పీ.వీ.వీ. సత్యనారాయణమూర్తి	7093930491
12. ఇరిగేషన్ ఏఈ	అజీజ్	8500786756
13. వ్యవసాయ అధికారి	కే.ఏసుబాబు	8331056558
14. మత్స్యశాఖాధికారి	విల్ల.రమణరావు	8331953607
15. ఎంఎస్ఆర్ఈజీఎస్ ఏపీవో	వీ.వీ.వీ. సత్యనారాయణమూర్తి	7702072569
16. రూరల్ ఎస్ఐ	శివకుమార్	9440797592
17. వెలుగు ఏపీఎం	కే.రవిరాజు	9849901695
18. సీడీపీవో	గజలక్ష్మి	6302169085
19. ఐసీడీఎస్ సూపర్‌వైజర్	ద్వారపూడి సెక్టార్	9381215076
20. ఐసీడీఎస్ సూపర్‌వైజర్	ఏడిద సెక్టార్	9030301587
21. వైద్యాధికారిణి	సీహెచ్.రమ్యశ్రీ	9652502519
22. వైద్యాధికారి	పీ.జగదీప్	9494029992
23. వైద్యాధికారి	లత	9177724823
24. వైద్యాధికారి	సూర్యనారాయణరెడి	9849131854
25. పశువైద్యాధికారి	రాజ్‌కుమార్	7989535625
26. డ్రెయినేజ్ ఏఈఈ	జీ.సాయిచంద్రిక	8886066939
27. ఎక్సైజ్ సీఐ	వీ.నాగేశ్వరరావు	9959818277